



# APRS (Minority) CAT - 2024

## (A.P. Residential Minority Schools Common Admission Test – 2024)

## 2024-25

## PROSPECTUS

**For Admissions into**

**5th, 6th, 7th & 8th Classes in**

**A.P. Minority Residential Schools**

**A.P.RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY**
**GUNTUR**

## 1. <u>ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల ప్రత్యేకతలు</u> :

a) ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నవి.

b) ఈ విద్యాలయాలు పూర్తిగా గురుకుల విధానంలోనే విద్యను అందిస్తున్నవి మరియు విద్యాలయాలు అన్నియు ఆంగ్ల మాధ్యమం మరియు ఉర్దూ మాధ్యమంలో నిర్వహించబడుచున్నవి.

c) ఈ విద్యాలయాలలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహించబడును.

d) ఈ విద్యాలయాలలో మంచి మౌళిక వసతులతో కూడిన ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడాప్రాంగణాలు అందుబాటులో ఉన్నాయి.

e) విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కొరకు, విద్యతో పాటుగా, సహ పాఠ్యాంశాలు మరియు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

f) ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు లోకో పేరెంట్ గా నియమించబడును. వీరు ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకొనెదరు.

g) దైనందిన కార్యక్రమాలు ఉదయం గం. 5 లకు శారీరక వ్యాయామంతో ప్రారంభమై, బోధనా తరగతులు మరియు ఇతర అభ్యసన కార్యక్రమాలు రాత్రి గం. 9.00 వరకు కొనసాగుతాయి.

h) విద్యార్థులకు గణిత ఒలింపియాడ్, హిందీ ప్రచార సభ, ఇండియా స్కిల్స్ జూనియర్, సైన్స్ ఫెయిర్ మరియు NTSE మొదలైన ప్రతిష్ఠాత్మక పరీక్షల కొరకు తర్ఫీదు ఇవ్వబడును.

i) ఉత్తమ మరియు మంద అభ్యాసకుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడును.

## 2. గురుకుల పాఠశాలల వివరాలు, చిరునామా, 5 వ తరగతిలో సీట్ల సంఖ్య మరియు అన్ని తరగతులకు సీట్ల కేటాయింపుకు జిల్లాల పరిధి:

| క్రమ సంఖ్య | గురుకుల పాఠశాల పేరు | బాలురు/ బాలికలు | కేటగిరి | 5 వ తరగతిలో లభ్యమగు సీట్లు | ఈ క్రింది జిల్లాల లోని పాత జిల్లాల మండలాలు (అన్ని తరగతులకు) |
|---|---|---|---|---|---|
| 1. | ఎ.పి.ఆర్.ఎస్. మచిలీపట్నం, ఎస్ .వి.ఎల్ . పాలిటెక్నిక్ కళాశాల, రైల్వే స్టేషన్ దగ్గర, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా పిన్ కోడ్ : 521002 ఫోన్ నంబరు – 87126 25035 | బాలురు | మైనారిటీ | 80 | 1) శ్రీకాకుళం, 2) పార్వతీపురం మన్యం, 3) విజయనగరం , 4)అల్లూరిసీతారామరాజు, 5) అనకాపల్లి, 6) విశాఖపట్నం , 7) తూర్పు గోదావరి, 8) కాకినాడ , 9) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ , 10) పశ్చిమ గోదావరి, 11) ఏలూరు , 12) కృష్ణా, 13) ఎన్. టి.ఆర్ |
| 2. | ఎ.పి.ఆర్.ఎస్. విజయవాడ, ఐరన్ యార్డ్, భవానీపురం , విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, పిన్ కోడ్ : 520012 ఫోన్ నంబరు - 87126 25036 | బాలికలు | మైనారిటీ | 40 | 1) శ్రీకాకుళం, 2) పార్వతీపురం మన్యం, 3) విజయనగరం , 4)అల్లూరిసీతారామరాజు, 5) అనకాపల్లి, 6) విశాఖపట్నం , 7) తూర్పు గోదావరి, 8) కాకినాడ , 9) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ , 10) పశ్చిమ గోదావరి,, 11) ఏలూరు, 12) కృష్ణా, 13) ఎన్. టి.ఆర్, 14) గుంటూరు , |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | 15) బాపట్ల,<br>16) పల్నాడు,<br>17) ప్రకాశం,<br>18) ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు<br>19) తిరుపతి |
| 3. | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు, సుభాష్ నగర్ , నందివెలుగు రోడ్, రైల్వే గేట్ వద్ద, గుంటూరు,<br>పిన్ కోడ్: 522001<br>ఫోన్ నంబరు - 87126 25038 | బాలురు | మైనారిటీ | 80 | 1) శ్రీకాకుళం,<br>2) పార్వతీపురం మన్యం,<br>3) విజయనగరం ,<br>4)అల్లూరిసీతారామరాజు,<br>5) అనకాపల్లి,<br>6) విశాఖపట్నం ,<br>7) తూర్పు గోదావరి,<br>8) కాకినాడ ,<br>9) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ ,<br>10) పశ్చిమ గోదావరి, 11) ఏలూరు ,<br>12) కృష్ణా,<br>13) ఎన్. టి.ఆర్,<br>14) గుంటూరు ,<br>15) బాపట్ల,<br>16) పల్నాడు,<br>17) ప్రకాశం,<br>18) ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు<br>19) తిరుపతి |
| 4. | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు, డోర్. నెం. 70-15-1752, 19వ వార్డ్, సంగడిగుంట, పొన్నూరు రోడ్, గుంటూరు, పిన్ కోడ్: 522003 ఫోన్ నంబరు – 87126 25039 | బాలికలు | మైనారిటీ | 80 | 1) శ్రీకాకుళం,<br>2) పార్వతీపురం మన్యం,<br>3) విజయనగరం ,<br>4)అల్లూరిసీతారామరాజు,<br>5) అనకాపల్లి,<br>6) విశాఖపట్నం ,<br>7) తూర్పు గోదావరి,<br>8) కాకినాడ ,<br>9) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ ,<br>10) పశ్చిమ గోదావరి,<br>11) ఏలూరు ,<br>12) కృష్ణా, |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | 13) ఎన్. టి.ఆర్,<br>14) గుంటూరు ,<br>15) బాపట్ల,<br>16) పల్నాడు |
| 5. | ఏ.పి.ఆర్.ఎస్.<br>నెల్లూరు,<br>డోర్. నెం.<br>26-11-3174,<br>ఎస్.సి.బోస్ నగర్,<br>ఏ.కె. నగర్ పోస్ట్<br>నెల్లూరు,<br>పిన్ కోడ్: 524004<br>ఫోన్ నంబరు -<br>87126 25045 | బాలురు | మైనారిటీ | 80 | 1) గుంటూరు,<br>2) ) బాపట్ల,<br>3) పల్నాడు ,<br>4) ప్రకాశం,<br>5) ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు,<br>6) తిరుపతి |
| 6. | ఏ.పి.ఆర్.ఎస్.<br>వాయల్పాడు,<br>తరిగొండ రోడ్,<br>అన్నమయ్య జిల్లా,<br>పిన్ కోడ్: 517299<br>ఫోన్ నంబరు -<br>87126 25052 | బాలికలు | మైనారిటీ | 80 | 1) అన్నమయ్య ,<br>2) తిరుపతి,<br>3) చిత్తూరు,<br>4) అనంతపూర్,<br>5) శ్రీ సత్య సాయి,<br>6) వై.ఎస్. ఆర్.,<br>7) నంద్యాల,<br>8) కర్నూలు |
| 7. | ఏ.పి.ఆర్.ఎస్.<br>చిత్తూరు,<br>పెనుమూరుక్రాస్,<br>మురకంబట్టు పోస్ట్,<br>చిత్తూరుజిల్లా, పిన్ కోడ్: 517127 ఫోన్ నంబరు –<br>87126 25058 | బాలికలు | మైనారిటీ | 80 | 1) అన్నమయ్య ,<br>2) తిరుపతి ,<br>3) చిత్తూరు,<br>4) ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు,<br>5) వై.ఎస్. ఆర్., |
| 8. | ఏ.పి.ఆర్.ఎస్.<br>అనంతపూర్,<br>ఏ.పీ. మోడల్ స్కూల్ వద్ద, గార్లదిన్నె,<br>అనంతపురంజిల్లా,<br>పిన్ కోడ్: 515731<br>ఫోన్ నంబరు -<br>87126 25062 | బాలురు | మైనారిటీ | 80 | 1) తిరుపతి,<br>2) అన్నమయ్య,<br>3) చిత్తూరు,<br>4) అనంతపూర్,<br>5) శ్రీ సత్య సాయి,<br>6) వై.ఎస్. ఆర్.,<br>7) నంద్యాల,<br>8) కర్నూలు |
| 9. | ఏ.పి.ఆర్.ఎస్.<br>వేంపల్లి,<br>వై ఎస్ ఆర్ జిల్లా,<br>పిన్ కోడ్: 516329 | బాలికలు | మైనారిటీ | 80 | 1) తిరుపతి,<br>2) అన్నమయ్య,<br>3) చిత్తూరు,<br>4) అనంతపూర్,<br>5) శ్రీ సత్య సాయి, |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | ఫోన్ నంబరు - 87126 25061 | | | | 6) వై. ఎస్. ఆర్.<br>7) నంద్యాల,<br>8) కర్నూలు |
| 10. | ఎ.పి.ఆర్.ఎస్. కడప, ఎల్లమ్మగుడి రోడ్, రామాంజనేయపురం, కడప, పిన్ కోడ్:516002 ఫోన్ నంబరు - 87126 25059 | బాలురు | మైనారిటీ | 80 | 1) తిరుపతి,,<br>2) అన్నమయ్య,<br>3) చిత్తూరు,<br>4) వై.ఎస్. ఆర్. |
| 11. | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు, అష్టలక్ష్మి గుడి ప్రక్కన, ఎన్.హెచ్. - 44, హైదరాబాద్ రోడ్, ఎస్.ఏ.పీ క్యాంప్ పోస్ట్, కర్నూల్, పిన్ కోడ్: 518003 ఫోన్ నంబరు - 87126 25068 | బాలురు | మైనారిటీ | 80 | 1) అనంతపూర్,<br>2) శ్రీ సత్య సాయి,<br>3) కర్నూలు,<br>4) నంద్యాల |
| 12. | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు, సబ్ జైలు రోడ్, పంచలింగాల గ్రామం & పోస్ట్, కర్నూల్, కర్నూలు జిల్లా పిన్ కోడ్: 518004 ఫోన్ నంబరు - 87126 25070 | బాలికలు | మైనారిటీ | 80 | 1) అనంతపూర్,<br>2) శ్రీ సత్య సాయి,<br>3) కర్నూలు,<br>4) నంద్యాల<br>5) ప్రకాశం |
| **మొత్తం** | | | | **920** | |

**గమనిక**:ఎ.పి.ఆర్.యస్, వేంపల్లి (మైనారిటీ-బాలికలు), కడప జిల్లా పాఠశాలలో మైనారిటీ సీట్లు కేవలం ముస్లిం మైనారిటీ బాలికలకు మాత్రమే కేటాయించబడును.

## 3. రిజర్వేషన్ శాతం (%):

a) మైనారిటీ పాఠశాలలు: మైనారిటీ: 73%, పి.హెచ్.సి (మైనారిటీ): 3%, అనాథ (మైనారిటీ): 3%, ఎస్.సి: 15% మరియు ఎస్.టి: 6%.

**గమనిక** : రిజర్వేషన్ అమలు మరియు రిజర్వేషన్ లకు అనుగుణముగా సీట్ల కేటాయింపు ఎప్పటికప్పుడు జారీ చేయబడు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణముగా ఉండును**.**

## 4. 6,7,8 తరగతులలో మైనారిటీ గురుకుల విద్యాలయాలలో గల ఖాళీ సీట్ల వివరాలు :-

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | గురుకుల పాఠశాల పేరు | బాలురు/ బాలికలు | తరగతి | కేటగిరీ వారీగా ఖాళీలు | | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | మైనారిటీ | పి.హెచ్.సి | అనాథ | |
| 1 | కృష్ణా జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. మచిలీపట్నం | బాలురు | 6 | 53 | 2 | 2 | 57 |
| | కృష్ణా జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. మచిలీపట్నం | బాలురు | 7 | 47 | 2 | 2 | 51 |
| | కృష్ణా జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. మచిలీపట్నం | బాలురు | 8 | 49 | 2 | 2 | 53 |
| 2 | ఎన్. టి.ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. విజయవాడ | బాలికలు | 6 | 25 | 0 | 0 | 25 |
| | ఎన్. టి.ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. విజయవాడ | బాలికలు | 7 | 50 | 0 | 0 | 50 |
| | ఎన్. టి.ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. విజయవాడ | బాలికలు | 8 | 43 | 0 | 0 | 43 |
| 3 | గుంటూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు | బాలురు | 6 | 52 | 2 | 2 | 56 |
| | గుంటూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు | బాలురు | 7 | 38 | 2 | 2 | 42 |
| | గుంటూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు | బాలురు | 8 | 35 | 2 | 2 | 39 |
| 4 | గుంటూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు | బాలికలు | 6 | 55 | 0 | 0 | 55 |
| | గుంటూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు | బాలికలు | 7 | 37 | 0 | 0 | 37 |
| | గుంటూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. గుంటూరు | బాలికలు | 8 | 45 | 0 | 0 | 45 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. నెల్లూరు | బాలురు | 6 | 40 | 2 | 2 | 44 |
| | ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. నెల్లూరు | బాలురు | 7 | 35 | 2 | 2 | 39 |
| | ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. నెల్లూరు | బాలురు | 8 | 32 | 2 | 2 | 36 |
| 6 | అన్నమయ్య జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. వాయల్పాడు | బాలికలు | 6 | 36 | 2 | 2 | 40 |
| | అన్నమయ్య జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. వాయల్పాడు | బాలికలు | 7 | 14 | 2 | 2 | 18 |
| | అన్నమయ్య జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. వాయల్పాడు | బాలికలు | 8 | 19 | 2 | 2 | 23 |
| 7 | చిత్తూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. చిత్తూరు | బాలికలు | 6 | 55 | 0 | 0 | 55 |
| | చిత్తూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. చిత్తూరు | బాలికలు | 7 | 48 | 0 | 0 | 48 |
| | చిత్తూరు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. చిత్తూరు | బాలికలు | 8 | 47 | 0 | 0 | 47 |
| 8 | అనంతపూర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. అనంతపూర్ | బాలురు | 6 | 3 | 0 | 0 | 3 |
| | అనంతపూర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. అనంతపూర్ | బాలురు | 7 | 2 | 0 | 0 | 2 |
| | అనంతపూర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. అనంతపూర్ | బాలురు | 8 | 8 | 0 | 0 | 8 |
| 9 | వై ఎస్ ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కడప | బాలురు | 6 | 32 | 2 | 2 | 36 |
| | వై ఎస్ ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కడప | బాలురు | 7 | 7 | 2 | 2 | 11 |
| | వై ఎస్ ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కడప | బాలురు | 8 | 8 | 2 | 2 | 12 |
| 10 | వై ఎస్ ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. వేంపల్లి | బాలికలు | 6 | 34 | 2 | 2 | 38 |
| | వై ఎస్ ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. వేంపల్లి | బాలికలు | 7 | 12 | 2 | 2 | 16 |
| | వై ఎస్ ఆర్ జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. వేంపల్లి | బాలికలు | 8 | 28 | 2 | 2 | 32 |
| 11 | కర్నూలు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు | బాలురు | 6 | 1 | 0 | 0 | 1 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | కర్నూలు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు | బాలురు | 7 | 0 | 0 | 0 | 0 |
| | కర్నూలు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు | బాలురు | 8 | 1 | 0 | 0 | 1 |
| 12 | కర్నూలు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు | బాలికలు | 6 | 9 | 0 | 0 | 9 |
| | కర్నూలు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు | బాలికలు | 7 | 0 | 0 | 0 | 0 |
| | కర్నూలు జిల్లా | ఎ.పి.ఆర్.ఎస్. కర్నూలు | బాలికలు | 8 | 1 | 0 | 0 | 1 |
| **మొత్తం** | | | | | **1001** | **36** | **36** | **1073** |

**గమనిక: పైన చూపబడిన ఖాళీలలో మార్పు చేర్పులకు అవకాశము కలదు. కావున అడ్మిషన్స్ నాటికి అందుబాటులో గల ఖాళీలకు మాత్రమే అడ్మిషన్స్ ఇవ్వబడును.**

## 5. <u>అర్హతలు</u> :-

a) విద్యార్థినీ విద్యార్థులు భారతపౌరులై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుతూ ఉండవలెను.

b) **5 వ తరగతి** ప్రవేశం కొరకు సంబంధిత పాత జిల్లాలోని మండలంలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో 3వ తరగతి చదివి, 2023-24 విద్యాసంవత్సరంలో 4 వ తరగతి చదువుతూ ఉండవలెను. ఓ.సి మరియు బి.సి (O.C, B.C) లకు చెందినవారు 01.09.2013 నుండి 31.08.2015 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి. మరియు యస్.టి (SC,ST) లకు చెందినవారు 01.09.2011 నుండి 31.08.2015 మధ్య పుట్టి ఉండాలి.

**c)** **6 వ తరగతి** ప్రవేశం కొరకు సంబంధిత పాత జిల్లాలోని మండలంలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి చదివి ఉండాలి. ఓ.సి. మరియు బి.సి.లకు చెందినవారు 01.09.2012 నుండి 31.08.2014 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి. మరియు యస్.టి (SC & ST) లకు చెందినవారు 01.09.2010 నుండి 31.08.2014 మధ్య పుట్టి ఉండాలి.

**d)** **7 వ తరగతి** ప్రవేశం కొరకు సంబంధిత పాత జిల్లాలోని మండలంలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో 6 వ తరగతి చదివి ఉండాలి. ఓ.సి. మరియు బి.సి.లకు చెందినవారు 01.09.2011 నుండి 31.08.2013 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి. మరియు యస్.టి (SC & ST) లకు చెందినవారు 01.09.2009 నుండి 31.08.2013 మధ్య పుట్టి ఉండాలి.

e) **8 వ తరగతి** ప్రవేశం కొరకు సంబంధిత పాత జిల్లాలోని మండలంలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో 7 వ తరగతి చదివి ఉండాలి.ఓ.సి. మరియు బి.సి.లకు చెందినవారు 01.09.2010 నుండి 31.08.2012 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి. మరియు యస్.టి (SC & ST) లకు చెందినవారు 01.09.2008 నుండి 31.08.2012 మధ్య పుట్టి ఉండాలి.

f) మైనారిటీ విద్యార్థులు, మైనారిటీ పాఠశాలల్లో ప్రవేశం కొరకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో చదివి ఉండవచ్చును.

g) ఆదాయపరిమితి :అభ్యర్థి యొక్క తల్లి, తండ్రి/సంరక్షకుల సంవత్సరాదాయము (2023-24) రూ.1,00,000/- మించి ఉండరాదు లేదా తెల్లరేషన్ కార్డు కలిగిన వారు అర్హులు.

## 6. SC & ST విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు మార్గదర్శకాలు:

a) SC & ST విద్యార్థినీ విద్యార్థులు మైనారిటీ పాఠశాలల్లో ప్రవేశము కొరకు దరఖాస్తు చేయు విధానం మైనారిటీ విద్యార్థుల కంటే భిన్నంగా ఉంటుంది. వీరు ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష తప్పనిసరిగా వ్రాయవలసి ఉంటుంది.

b) కావున, SC & ST విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశము కొరకు వెబ్ సైట్ నందు ఉంచబడిన APRS CAT ప్రాస్పెక్టస్ ని చూడగలరు.

## 7. మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు మార్గదర్శకాలు:

a) మైనారిటీ గురుకుల పాఠశాలల్లో చేరాలనుకునే మైనారిటీ అభ్యర్థులు అడ్మిషన్ల కోసం APRS CAT కి హాజరు కానవసరం లేదు.

b) అభ్యర్థులు https://aprs.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించి, దరఖాస్తును మరియు ప్రాస్పెక్టస్‌ను డౌన్‌లోడ్ చేసుకొనవలెను.

c) అభ్యర్థి ప్రాస్పెక్టస్‌ను జాగ్రత్తగా చదవవలెను మరియు అడ్మిషన్ కోసం అర్హత ప్రమాణాల గురించి సంతృప్తి చెందిన తర్వాత, అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్ మరియు మొబైల్ నంబర్ మొదలైన వాటితో అవసరమైన డేటాతో దరఖాస్తును పూరించవలెను.

d) అప్లికేషన్‌లో వినియోగములో ఉన్న మొబైల్ నంబర్‌ను పేర్కొనవలెను.

e) దరఖాస్తును పూరిస్తున్నప్పుడు, తరగతిని జాగ్రత్తగా ఎంచుకోండి. అభ్యర్థి తరగతిని మార్చుకోవాలనుకుంటే తాజాగా దరఖాస్తు సమర్పించాలి. ఈ సందర్భంలో అతని/ఆమె మునుపటి దరఖాస్తులన్నీ రద్దు చేయబడినట్లు పరిగణించబడతాయి.

f) ఎలాంటి లోపాలు లేకుండా వివరాలను జాగ్రత్తగా పూరించవలెను. ఏదైనా తప్పుడు సమాచారం సమర్పించినట్లయితే, దరఖాస్తు / అడ్మిషన్ తిరస్కరణకు అభ్యర్థి పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుంది.

g) దరఖాస్తు చేయడానికి / దరఖాస్తును సమర్పించడానికి ఎటువంటి రుసుము లేదు.

h) అభ్యర్థి పూరించిన దరఖాస్తును సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్‌కు వ్యక్తిగతంగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా నిర్దిష్ట వ్యవధిలో సమర్పించాలి.

i) దరఖాస్తును సమర్పించేటప్పుడు, దరఖాస్తులో అందించిన సమాచారం ప్రకారం అవసరమైన ధృవపత్రాలు జతచేయవలెను.

j) నిబంధనల ప్రకారం ఏదైనా కారణం చేత అతను/ఆమె అనర్హులైతే లేదా అడ్మిషన్ సమయంలో అవసరమైన పత్రాలను సమర్పించడంలో విఫలమైతే అభ్యర్థి యొక్క దరఖాస్తు / అడ్మిషన్ తదుపరి నోటీసు లేకుండా తిరస్కరించబడుతుంది.

## 8. మైనారిటీ అభ్యర్థులకు అడ్మిషన్ల కోసం మార్గదర్శకాలు:

a) నిబంధనల ప్రకారం దరఖాస్తు సమర్పించిన వెంటనే, దరఖాస్తు పరిశీలించి సంతృప్తి చెందిన పిమ్మట మొదట వచ్చిన వారికి మొదట కేటాయింపు ప్రాతిపదికన సీట్లు కేటాయించబడును.

b) అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన పిదప, ఇంకనూ ఖాళీలు మిగిలి వున్నచో మరియు ఏదైనా కేటగిరీలో సంబంధిత విద్యార్థులు లభ్యం కానిచో, అట్టి ఖాళీలలో ప్రవేశ పరీక్ష (APRS CAT) వ్రాసివున్న విద్యార్థులకు, ఎస్.టి. / ఎస్.సి. / బి.సి. / ఓ.సి. ప్రాధాన్యతా క్రమములో మెరిట్ ప్రాతిపదికన మరియు పాఠశాల పరిధికి లోబడి, అవకాశం వున్నమేరకు, అడ్మిషన్లు కల్పించబడును.

c) ఎంపికైన అభ్యర్థులు సూచించిన నిబంధనలను అనుసరించి వెంటనే సంబంధిత పాఠశాలలో చేరాలి. ఎంపికైన అభ్యర్థి అడ్మిషన్ సమయంలో అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్‌లను సమర్పించగలగాలి. లేనిచో, అభ్యర్థి ఎంపిక తిరస్కరించబడుతుంది.

d) ఏదైనా దరఖాస్తు నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే, ఏ దశలోనైనా అడ్మిషన్‌ను రద్దు చేసే హక్కు ప్రిన్సిపాల్‌కి ఉంది.

## 9. ముఖ్యమైన తేదీలు:

a) ప్రెస్ నోటిఫికేషన్ తేదీ : 01.03.2024

b) దరఖాస్తు ప్రారంభ తేదీ : 01.05.2024

c) దరఖాస్తు ముగింపు తేదీ : 31.05.2024

## 10. ముఖ్యమైన సమాచారం & సహాయం కొరకు ఫోన్ నంబర్లు:

a) ఈ ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న తేదీలు మరియు షెడ్యూల్ కాలానుగుణంగా జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మారవచ్చును. అందువల్ల అభ్యర్థులు సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్ ను ఎప్పటికప్పుడు సంప్రదించవలెను.

b) అభ్యర్థులు నవీకరించబడిన సమాచారం కోసం వెబ్‌సైట్ మరియు ప్రెస్ నోట్స్‌ను కూడా గమనించాలని సూచించడమైనది. పై సూచనలను విస్మరించడం ద్వారా ఎవరైనా అభ్యర్థి తన అవకాశాన్ని కోల్పోయినట్లయితే, సొసైటీ బాధ్యత వహించదు.

c) అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే / ఏదైనా స్పష్టత అవసరమైతే, ప్రాస్పెక్టస్‌ను జాగ్రత్తగా చదవండి, వెబ్‌సైట్ అందించిన సమాచారాన్ని గమనించండి, అవసరమైన సమాచారాన్ని పొందడానికి సంబంధిత ప్రిన్సిపాల్ ను సంప్రదించండి.

d) అభ్యర్థులు పై మార్గముల ద్వారా అవసరమైన సమాచారాన్ని పొందడంలో విఫలమైతే, అతను/ఆమె క్రింద ఇవ్వబడిన హెల్ప్‌లైన్ నంబర్‌లను పని దినాలలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే సంప్రదించగలరు:

i. దరఖాస్తు సహాయం కొరకు: కుమారి యస్ హరి ప్రియ : 93910 05813

ii. ఫిర్యాదుల కొరకు : శ్రీ బి.శ్రీనివాస రావు : 93910 05812

**సం/-**

**(ఆర్. నరసింహారావు)**

**కార్యదర్శి**